# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ మార్చి 09 ఆదివారం 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 226

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




2లో

సినీ, నిజజీవితంలో వారి పాత్ర మరువలేను
మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన చిరు

మహిళా దినోత్సవం సందర్భంగా రాణీ రుద్రమ, చాకలి ఐలమ్మల స్ఫూర్తితో మా ఆడబిడ్డలు రాష్ట్ర రాజధానిలో తమ ఆత్మగౌరవాన్ని చాటారు. ఏ మార్పు కావాలని వారు ఆశీర్వదించారో ఇప్పుడది స్పష్టంగా కనిపిస్తోంది. తెలంగాణకు పట్టిన పదేళ్ల గ్రహణం తొలగి వారంతా ఇవాళ స్వేచ్ఛను పొందుతూ వెలుగులు చూస్తున్నారు.

-సీఎం రేవంత్‌రెడ్డి




ఆర్థిక ప్రగతికి

తెలంగాణలో మహిళా స్వయం సహాయక సంఘాల అండతో ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

- వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 33% సీట్లు అతివలకే
- మహిళా సంఘాలకు రైస్ మిల్లులు కేటాయిస్తాం
- 'మహిళా శక్తి' సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- టన్నెల్ కూలితే, పంటలు ఎండితే
- భారాస నేతలు సంబరపడుతున్నారని మండిపాటు

# ఆడబిడ్డలే అండ



హైదరాబాద్: తెలంగాణలో మహిళా స్వయం సహాయక సంఘాల అండతో ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. వ్యాపారంలో అదానీ, అంబానీలతో పోటీ పడేలా మహిళలను తీర్చిదిద్దుతున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే బాధ్యత తనదేనన్నారు. ఇందిరా మహిళాశక్తిని ప్రపంచానికి ఆదర్శంగా నిలుపుతామన్నారు. వచ్చే శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో 33% సీట్లు మహిళలకే ఇస్తామన్నారు. చేతివృత్తుల వారి ఉత్పత్తులకు పన్నులను మినహాయిస్తామని భరోసా ఇచ్చారు. టన్నెల్ కూలితే, పంటలు ఎండితే భారాస నేతలు తనను తిడుతూ పైశాచిక ఆనందం పొందుతున్నారని ధ్వజమెత్తారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించిన ఇందిరా మహిళాశక్తి సభలో సీఎం రేవంత్‌రెడ్డి ఇందిరా మహిళాశక్తి మిషన్-2025 విధానాన్ని విడుదల చేశారు. మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోయే సౌరవిద్యుత్ ప్లాంట్లకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఆర్టీసీకి అద్దెకిచ్చేందుకు మండల సమాఖ్యల కోసం కొనుగోలు చేసిన 50 బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ... "మహిళా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసినప్పుడే రాష్ట్రం ఆర్థికంగా పురోగమిస్తుంది. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేసినప్పుడే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుంది. ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఉండాలని... వాటి నిర్వహణ మహిళా సంఘాలకు అప్పగించాం. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 1.30 కోట్ల జతల ఏకరూప దుస్తులను కుట్టే బాధ్యతను వారికే అప్పగించాం. మహిళా సంఘాల సమావేశాల కోసం ప్రతి జిల్లాకేంద్రంలో రూ.25 కోట్లతో ఇందిరా మహిళాశక్తి భవనాలను నిర్మిస్తున్నాం. సోలార్ విద్యుదుత్పత్తి ప్లాంట్లను వారికి అప్పగించాం. వారితో 1000 విద్యుత్ బస్సులు కొనిపించి, ఆర్టీసీకి అందజేస్తాం. రాజకీయాల్లో మహిళలు రాణించి, సమాజానికి సేవ చేయాలి.

**రైస్‌మిల్లులు, గోదాములూ మీకే**

మిల్లుల్లో ధాన్యాన్ని మాయం చేస్తున్న వారికి బుద్ధి చెబుతాం. ముమ్ముందు ప్రతి మండలంలో మహిళలకు రైస్ మిల్లులు, గోదాములను నిర్మించే బాధ్యత అప్పగిస్తాం. ప్రభుత్వమే మీకు స్థలమిస్తుంది. రుణాలిస్తుంది. మీరే మిల్లులు, గోదాములను నిర్మించండి. ఐకేపీ కేంద్రాల్లో కొన్న ధాన్యాన్ని మీరే మరాడించి రాష్ట్ర ప్రభుత్వానికి, ఎఫ్‌సీఐకి అందించండి. చేతివృత్తుల వారి ఉత్పత్తులకు పన్నులను తొలగించాలని ఉపముఖ్యమంత్రి భట్టిని కోరుతున్నా. వారి పెట్టుబడికి రుణసాయం అందిస్తాం. పాఠశాలలు, గురుకులాల్లోని విద్యార్థులకు పోషకాహారాన్ని మహిళా సంఘాల ద్వారా సరఫరా చేయాలని నిర్ణయించాం. దీనిపై విధానాలను రూపొందించాలని సీఎస్, సెర్ప్ సీఈవోలను ఆదేశిస్తున్నా. వృద్ధ మహిళలకు అండగా ఉండేందుకు 65 ఏళ్ల వరకు వారిని స్వయం సహాయక సంఘాల్లో కొనసాగించాలని, ఆర్థిక నిర్వహణ తెలుసుకునేందుకు పదోతరగతి పాసైన ఆడపిల్లలను సంఘాల్లో చేర్చుకోవాలని ఆదేశించాం. ఆనాటి ఇందిరమ్మ శక్తి%ా%... ఎన్టీఆర్ యుక్తి.. ఈ నాటి మీ రేవంతన్న స్ఫూర్తితో మీరు ముందుకెళ్లాలి. తెలంగాణను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలి.

**అలాంటి వారు బాగుపడరు**

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో పైకప్పు కూలితే, పంటలు ఎండితే భారాస నేతలు అకారణంగా నన్ను తిడుతున్నారు. ప్రజలకు కష్టమొస్తే ఆదుకోవడానికి ప్రయత్నించాలి. మీకున్న అనుభవంతో సూచన చేయాలి. ఇలా సంబరపడేవారు బాగుపడినట్టు చరిత్రలో లేదు" అని వ్యాఖ్యానించారు.

## రీజినల్ రింగ్‌రోడ్డుకు త్వరలోనే ముందడుగు



2లో..

నితిన గడ్కరీతో ఇప్పటికే దీనిపై చర్చించాం
రాష్ట్రంలో 10 జాతీయ రహదారులను పూర్తి చేశాం
ఆరాంఘర నుంచి శంషాబాద్ వరకు సిగ్నల్ ఫ్రీ రోడ్డు
త్వరలోనే కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభిస్తారు
మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

## అఖిలపక్షానికి రెండు పార్టీల డుమ్మా



రెండు పార్టీలది ఒకటే వైఖరి అని తేలిపోయింది

కావాలనే హాజరు కాలేందంటున్న కాంగ్రెస్

రెండు పార్టీల తీరును ఎండగట్టేందుకు మరో అవకాశం



2లో..

## సీట్లు తగ్గుతాయన్నది దుష్ప్రచారం

ఇందులో ప్రాంతీయ పార్టీల కుట్ర ఉంది

నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్

2లో..



## రాష్ట్ర ప్రయోజనాల కోసం అంతా ఏకం కావాలి



**హైదరాబాద్:** రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరం ఏకం కావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపిలుపునిచ్చారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు రాబట్టడం కోసం ఎంపీలతో ప్రజాభవన్‌లో సమావేశం నిర్వహించారు. పార్లమెంట్‌లో ఏయే అంశాలు లేవనెత్తాలనే విషయాలపై చర్చించి విపులంగా బుక్‌లెట్ తయారు చేసినట్టు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో పదేళ్లు భారాస నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, ఏడాదిగా తాము తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు.అయినప్పటికీ మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన సహా అనేక ప్రాజెక్టులకు కేంద్రం సహకారం అందట్లేదన్నారు. రాష్ట్రానికి లబ్ది చేకూరేలా అవసరమైతే పార్లమెంట్ సమావేశాల్లో అ÷-జడెయిన్ మెంట్ మోషన్ ఇచ్చే అవకాశాలను ఎంపీలకు వివరించామని చెప్పారు. సమావేశానికి రాని ఎంపీలకు బుక్‌లెట్ అందిస్తామన్న భట్టి విక్రమార్క..

అవసరమైతే మరోసారి భేటీ నిర్వహించేందుకైనా సిద్ధమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపిలతో పటు, ఎఐఎం ఎంపి అసదుద్దీన్ కూడా పాల్గొన్నారు.



2లో..

## మహిళా రిజర్వేషన్ చట్టాన్ని వెంటనే అమలు చేయాలి

మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్సీ కవిత



2లో..

## గుజరాత్ కాంగ్రెస్‌పై బిజెపి ప్రభావం

సగం మంది కాంగ్రెస్ వారు బిజెపితో ములాఖత్

రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు

వేగుచుక్క

# రీజినల్ రింగ్‌రోడ్డుకు త్వరలోనే ముందడుగు

హైదరాబాద్: రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) గురించి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో చర్చించామని.. ఫైనాన్స్‌కు సంబంధించిన ట్రైపార్టీ అగ్రిమెంట్ జరగాల్సి ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని గడ్కరీకి విజ్ఞప్తి చేశామన్నారు. ఈ మేరకు భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. 'కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో 10 జాతీయ రహదారులను పూర్తి చేశామన్నారు. పార్లమెంట్ సమావేశాల అనంతరం ఈ 10 జాతీయ రహదారులను ప్రారంభిస్తాం. ప్రారంభోత్సవానికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వస్తారని తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగంపై గడ్కరీతో చర్చించాం. ఉత్తర భాగం భూ సేకరణకు సంబంధించి 50 శాతం వ్యయాన్ని కేంద్రం భరిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఫ్లైఓవర్ల కింద భూసేకరణ పూర్తి చేయాలి. అలా చేస్తేనే వాటి కింద రోడ్డు వేయడానికి ఆస్కారం ఉంటుంది. ఆరు ప్రాంతాల్లో భూసేకరణ పూర్తికాకపోవడంతో అంబర్‌పేట ఫ్లైవర్ కింది భాగం పూర్తి కాలేదన్నారు. హైదారాబాద్–పుణే మార్గంలో బీహెచ్‌ఈఎల్ వద్ద జాతీయ రహదారి 65 లో ఫ్లైఓవర్ పూర్తి అయ్యింది.



ఇక్కడినుంచి సిగ్నల్ ఫ్రీగా వెళ్లొచ్చు. పారిశ్రామిక అవసరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జాతీయ రహదారి 61 (17 కి.మీ), ఎన్‌హెచ్ 65 (22 కి.మీ.) పూర్తి అయ్యింది. జనగాం – దుద్దెడ మార్గంలో భూసేకరణ పూర్తి చేయాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం త్వరగా భూసేకరణ చేసి ఇస్తే.. అంతే త్వరగా రోడ్డు పూర్తి చేస్తాం. ఖమ్మం – విజయవాడ మధ్య వెంకటాయపల్లి నుంచి బ్రాహ్మణపల్లి వరకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని కేంద్రమంత్రి అన్నారు. ఆర్ఆర్ఆర్ అంచనా వ్యయం రూ.18,772 కోట్లు అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.. రూ.300 కోట్లతో ఆరాంఘర్ నుంచి శంషాబాద్ వరకు ఆరు లేన్ల నేషనల్ హైవే పూర్తి చేసామని వెల్లడించారు.. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వెళ్లేవారికి సిగ్నల్ ఫ్రీ రోడ్ అవుతుందన్నారు.. పార్లమెంట్ సమావేశాల తర్వాత నితిన్ గడ్కరీ పనులు ప్రారంభిస్తారని తెలిపారు. కాంగ్రెస్ గురుంచి తాను మాట్లాడ దాల్చుకోలేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో వాళ్ళ కన్నా మాకు ఎక్కువ బాధ్యత ఉందని స్పష్టం చేశారు. అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని.. వాళ్ళు చెప్పినవి మమ్మల్ని చేయమంటే ఎలా? అని ప్రశ్నించారు. తాము చెప్పినవి చేస్తామని.. 7.50 లక్షల కోట్ల రూపాయల అప్పు ఉన్నది అని అప్పుడు మాట్లాడి ఇప్పుడు మూడున్నర లక్ష కోట్లే ఉన్నాయని అనుకున్నా అని రేవంత్ రెడ్డి అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. 'నిన్న డిల్లీలో రేవంత్ రెడ్డి మాటలను చూస్తే.. ఇచ్చిన హామీల విషయంలో చేతులు ఎత్తేశారు? వాళ్ళు రాజకీయాలు మాట్లాడుతున్నారు? వాళ్ళకి ప్రజలు జవాబు చెబుతారు? తెలంగాణలో, దక్షిణాది లో ఒక్క పార్లమెంట్ సీట్ తగ్గదు.. జనాభా తగ్గిన సీట్లు తగ్గవు? స్టాలిన్, రేవంత్ లవి బోగస్ మాటలు.. తమిళం గురుంచి స్టాలిన్ చేసింది ఏమీ లేదు. ఎవరినైనా హింది నేర్చుకోవాలని ఒత్తిడి చేశామా? మాతృ భాషలోనే అప్పర్ ప్రైమరీ వరకు బోధన ఉండాలని మేము కోరుకుంటున్నామని బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ప్రయోజనాల గురించి కాంగ్రెస్ పార్టీ మాకు చెప్పాల్సిన అవసరం లేదు. కాంగ్రెస్ పార్టీ రాజకీయ స్వలాభం కోసం అనవసర ఆరోపణలు చేస్తోంది. తెలంగాణలో ఓట్లు, జనాభా తగ్గినా.. ఒక్క పార్లమెంట్ సీటు తగ్గదు. తమిళనాడు సీఎం స్టాలిన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసంబద్ధంగా మాట్లాడుతున్నారు. హిందీ భాషను ఎవరిపై బలవంతంగా రుద్దడం లేదు. తప్పుడు ప్రచారాలతో దేశానికి, ప్రజలకు ద్రోహం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి రాక ముందు లిఖితపూర్వకంగా అనేక హామీలు ఇచ్చారు. ఇచ్చిన హామీలకు అతీగతీ లేదు. అధికారంలోకి వచ్చాక కొత్త ప్రాజెక్టులు ముందు వేసుకున్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నారు. కోచ్ ఫ్యాక్టరీ బడ్జెట్ అనుకున్న దానికంటే ఎక్కువ అయ్యింది.

## గుజరాత్ కాంగ్రెస్‌పై బిజెపి ప్రభావం

**గాంధీనగర్:** గుజరాత్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. సగం మంది కాంగ్రెస్ నేతలు బీజేపీతో చేతులు కలిపారంటూ సొంత పార్టీ నేతలపై విరుచుకుపడ్డారు రాహుల్ గాంధీ. కాంగ్రెస్ నేతలు బీజేపీకి బీ టీంగా పని చేస్తున్నారని ÷ర్ అయ్యారు రాహుల్ గాంధీ. బీజేపీకి బీ టీంగా పనిచేస్తున్న వాళ్ళను బయటకు పంపుతామని.. కాంగ్రెస్ లో నేతలకు కొదవలేదని అన్నారు రాహుల్. కాంగ్రెస్ నేతలు పెద్దపులి లాంటివారని.. కానీ ఎవరో వాళ్ళను గొలుసులతోబంధించారని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ కు 22శాతం ఓట్లు పెరిగాయని.. గుజరాత్ లో విపక్షానికి 40శాతం ఓటు బ్యాంక్ ఉందని అన్నారు. గుజరాత్ లో 30ఏళ్లుగా అధికారానికి దూరం అవ్వటానికి కార్యకర్తల దగ్గర నుంచి నాయకుల వరకు అందరి వైఫల్యమే కారణమని అన్నారు రాహుల్ గాంధీ. గుజరాత్ లో కాంగ్రెస్ అంచనాలు అందుకోలేకపోతోందని.. కాంగ్రెస్ పార్టీ సభ్యుడిగా భయంతో కానీ, సిగ్గుతో కానీ ఈ మాటలు అనడంలేదని రాహుల్ గాంధీ అన్నారు .

## పోసానికి వరుస షాక్‌లు

విజయవాడ: సినీ నటుడు పోసాని కృష్ణ మురళికి మరో షాక్ తగిలినట్టు అయ్యింది.. పోసానికి ఈ నెల 20వ తేదీ వరకు విజయవాడలోని సీఎంఎం కోర్టు రిమాండ్ విధించింది.శనివారం సీఎంఎం కోర్టులో పోసానిని పోలీసులు హాజరు పరిచారు.. అయితే, తనపై అక్రమంగా కేసులు పెట్టారని న్యాయాధికారికి చెప్పారు పోసాని.. ఒకే విధమైన కేసులతో అన్ని ప్రాంతాలు తిప్పుతున్నారన్న ఆవేదన వ్యక్తం చేశారు.. నేను అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నాను అని న్యాయమూర్తి ఎదుట గోడు వెళ్లబోసుకున్నారు.. నాకు గుండె జబ్బు, పక్షవాతం వంటి రుగ్మతలు ఉన్నాయన్నారు.. తన ఆరోగ్య పరిస్థితిపై న్యాయమూర్తికి వివరించిన పోసాని.. కోర్టు హాల్లో గతంలో తనకు జరిగిన ఆపరేషన్ గురించి కూడా న్యాయమూర్తికి చూపించారు.. పోసాని చెప్పన్న ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా విన్నారు న్యాయమూర్తి..

అయితే, పీటీ వారెంట్‌పై కర్నూలు జిల్లా జైలు నుంచి విజయవాడలోని భవానీపురం పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చిన పోలీసులు.. వైద్య పరీక్షల తర్వాత విజయవాడ సీఎంఎం కోర్టులో హాజరుపర్చారు.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మంత్రి నారా లోకేష్.. వారి కుటుంబ సభ్యులు దూషించడం, సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టారంటూ జనసేన పార్టీకి చెందిన శంకర్ ఫిర్యాదు చేయడంతో భవానీపురం పోలీసులు కేసు నమోదు చేశారు.. ఈ కేసులో భాగంగానే పీటీ వారెంట్‌పై కర్నూలు జిల్లా జైలు నుంచి విజయవాడకు తీసుకొచ్చారు.. అయితే, పోసాని కృష్ణ మురళికి ఈ నెల 20వ తేదీ వరకు సీఎంఎం కోర్టు రిమాండ్ విధించింది.

## సూపర్ సిక్స్ పేరుతో మహిళలకు మోసం

అమరావతి:సూపర్ సిక్స్ పేరుతో మహిళలను నట్టేట ముంచారని మాజీ మంత్రి ఆర్కే రోజా విమర్శించారు.. మీకు మహిళా దినోత్సవాన్ని జరుపుకునే హక్కు లేదంటూ కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇందుకు బధ్యత వహించాలని వారిపై మండిపడ్డారు .. ఏపీలో చంద్రన్న దగ, చంద్రన్న పగ, చంద్రన్న పంగనామం, చంద్రన్న వెన్నుపోటు మాత్రమే అమలవుతున్నాయన్న ఆమె.. చంద్రబాబు మోసాలపై ఏపీ మహిళలు ఆగ్రహంగా ఉన్నారని తెలిపారు. వైకాపా కార్యాలయంలో జరిగిన మహిళాదినోత్సవ వేడుకల్లో ఆమె మాట్లాడారు. . సూపర్ సిక్స్ హామీలను గాలికి వదిలేశారని విమర్శించారు. దిశ యాప్‌ను కాపీకొట్టి మహిళాశక్తి అని తీసుకుని వచ్చారని అన్నారు. రోజుకు 70 మంది మహిళలు, వృద్ధుల మీద అఘాయిత్యాలు జరుగుతున్నాయి.. జగన్ హయాంలో దిశా పీఎస్‌లు, యాప్ తెచ్చి రక్షణ కల్పించారు.. చంద్రబాబు మళ్లీ యాభై వేలకు పైగా బెల్టుషాపులు పెట్టారు.. తల్లికి వందనం పేరుతో మహిళలకు పంగనామం పెట్టారు.. ఇదేనా మహిళలకు మీరిచ్చే గౌరవం అంటూ దుయ్యబట్టారు. నిరుద్యోగ మహిళలు, యువతులను చంద్రబాబు మోసం చేశారని విమర్శించారు రోజా.. మహిళలు తిరగబడతారని చంద్రబాబుకు అర్థం అయింది.. అందుకే శక్తియాప్ పేరుతో యాప్ ని తెస్తున్నారు.. జగన్ తెచ్చిన దిశా యాప్‌ని చంద్రబాబు కాపీ కొట్టారని ఆరోపించారు.. మహిళా భద్రత గురించి కేబినెట్‌లో ఏనాడూ చర్చించలేదు.. కానీ, గంజాయి, మద్యం వ్యాపారుల ప్రయోజనాల గురించి చర్చించారని మండిపడ్డారు. చంద్రబాబు, అనిత సొంత నియోజకవర్గాల్లో గంజాయి విపరీతంగా అమ్మతున్నారు.. 30 వేల మంది మహిళలు అక్రమ రవాణా అయ్యారని చెప్పిన పవన్ కల్యాణ్.. ఇప్పుడు ఏం చేస్తున్నారు? మహిళలను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేయటం పవన్ కే చెల్లిందని విమర్శించారు. సుగాలి ప్రీతి కుటుంబానికి ఎందుకు న్యాయం చేయలేక పోతున్నారు.. కేంద్రంలో కూడా మీ కూటమి ప్రభుత్వమే ఉన్నప్పుడు ఎందుకు సీబీఐ విచారణ చేయించలేకపోయారు..? కనీసం, సుగాలి ప్రీతి తల్లికి ఎందుకు అపాయింట్మెంట్ ఇవ్వటం లేదు.. జనసేన నేతల చేతిలో మోసపోయిన మహిళలకి ఏం న్యాయం చేశారు అని నిలదీసిన ఆమె.. అసలు, మహిళా దినోత్సవం జరుపుకునే హక్కు పవన్ కల్యాణ్‌కి లేదన్నారు. మహిళల కన్నీటి శాపనార్థాలకు కూటమి ప్రభుత్వం పతనం అవుతుంది.. ఉచిత బస్సు పేరుతో అన్యాయం చేశారు.. తగిన సమయంలో మహిళలే చంద్రబాబుకు బుద్ధి చెప్తారని మాజీ మంత్రి ఆర్కే రోజా హెచ్చరించారు.

## సినీ, నిజజీవితంలో వారి పాత్ర మరువలేను

హైదరాబాద్: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని చిరంజీవి తన సినీ జీవితంలో భాస్గవాములుగా ఉన్న హీరోయిన్‌లకు, నిజజీవితంలో అసలు హీరోయిన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మెగా ఉమెన్స్ పేరుతో స్పెషల్ ఇంటర్వ్యూ విడుదలైంది. అమ్మ అంజనాదేవి, సోదరీమణులు, సోదరుడు నాగబాబుతో చిరంజీవి ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. తన జీవితానికి సంబంధించి ఎన్నో విశేషాలు పంచుకున్నారు.చిన్నతనం నుంచి మా తల్లిదండ్రులు మాకు స్వేచ్ఛను ఇచ్చారు. సినిమాల్లోకి వెళ్తానంటే కాస్త భయపడినప్పటికీ కాదని మాత్రం చెప్పలేదు. వాళ్లు ఇచ్చిన స్వేచ్ఛ వల్లే మరింత బాధ్యతాయుతంగా ముందుకుసాగాను. షూటింగ్స్‌లో అలసిపోయి వచ్చినప్పుడు నాన్న నాకెంతో సపోర్ట్‌గా ఉండేవారు. అమ్మలా నన్ను చేరదీసేవారు. 'గూండా' షూటింగ్ సమయంలో ట్రైన్ సీక్వెన్స్ చేస్తున్నప్పుడు నాన్న అక్కడే ఉన్నారు. షూట్ పూర్తికాగానే నాపై కోప్పడ్డారు. 'ఎందుకు ఇలాంటివి అన్నీ చేస్తుంటావ్' అని కేకలు వేశారు. మరేం ఫర్వాలేదని నేను నచ్చజెప్పినప్పటికీ.. 'రేపు నీకొక కొడుకు పుట్టి.. వాడు ఇలాంటివి చేస్తుంటే నా భయం ఏమిటో నీకు తెలుస్తుంది' అనేవారు. 'మగధీర' షూట్‌లో గుర్రంపై నుంచి చరణ్ పడిపోయాడు అని విన్నప్పుడు..

ఆ రోజుల్లో నాన్న నా విషయంలో ఏవిధంగా ఫీలయ్యారో మొదటిసారి నాకు చరణ్ విషయంలో అలాంటి కంగారు వచ్చింది. ఆ సినిమా చిత్రీకరణ సమయంలో పీటర్ హెయిన్స్ ఒక స్టంట్ చేస్తూ కిందపడిపోతే ఏడెనిమిది నెలల పాటు ఆస్పత్రిలోనే ఉన్నాడు. చరణ్‌కు ఏమవుతుందోనని నేనెంతో భయపడ్డాను. తన సినీ జీవితంలో ఎందరో హీరోయిన్ల కారణంగా తన పాత్రలకు ప్రతిభ వచ్చిందన్నారు. వారికి తాను కృతజ్ఞుడనని, వారికి ప్రత్యేకంగా విమెన్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.

## అఖిలపక్షానికి రెండు పార్టీల డుమ్మా

హైదరాబాద్,: కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాబట్టేందుకు, పార్లమెంటులో వివిధ అంశాలపై ఉమ్మడిగా పోరాడేందుకు ఉద్దేశించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి బీజేపీ, బీఆర్ఎస్ ఎంపీలు దూరంగా ఉండడం రాజకీయ దుమారం రేపుతోంది. ఈ రెండుపార్టీలను ఇరుకున పెట్టేలా సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రయత్నం ఫలించింది. అలాగే ఈ రెండు పార్టీలు ఒక్కటే అని ప్రచారం చేసుకునే అవకాశం వచ్చింది. ఈ రెండు పార్టీల మధ్య లోపాయకారి అవగాహన ఉందని మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బయటపడిందని ఇప్పటికే కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఇప్పుడు అఖిలపక్షానికి ఎఐఎం హాజరుకాగా, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు దూరంగా ఉన్నాయి. ముఖ్యంగా మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన, ఆర్ఆర్ఆర్‌కు నిధులు, ఫ్యూచర్ సిటీకి కేంద్రం నుంచి నిధులు రాబట్టేందుకు పార్లమెంటులో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన శనివారం ప్రజాభవన్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రావాలని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కి భట్టి విక్రమార్క స్వయంగా ఫోన్ చేసి ఆహ్వానించారు. బీఆర్ఎస్ రాజ్యసభ్య సభ్యులకు కూడా ఆహ్వానం పంపారు. వీరితోపాటు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్‌ను సైతం ఆహ్వానించారు. ఉదయం ఈ మేరకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఒక నోట్ విడుదల చేశారు. తాము సమావేశానికి రాలేమని, మహిళా దినోత్సవం కార్యక్రమాల్లో బిజీగా ఉన్నామని పేర్కొన్నారు. ముందుగా చెబితే ప్లాన్ చేసుకునేవారమని అన్నారు. బీజేపీ తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. పదేండ్లలో పది లక్షల కోట్ల రూపాయలను తెలంగాణ అభివృద్ధి కోసం ఖర్చు చేసిందని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తామని ప్రకటించారు. మరో వైపు బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు కూడా ఈ సమావేశానికి దూరంగా ఉన్నారు. ప్రస్తుతం కేఆర్ సురేశ్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, పార్థసారథి రెడ్డి, దామోదర్ రావు బీఆర్ఎస్ తరఫున రాజ్యసభ సభ్యులుగా కొనసాగుతున్నారు. వీళ్లు నలుగురు కూడా సమావేశానికి హాజరు కాలేదు. పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయం మేరకే సమావేశానికి దూరంగా ఉన్నట్టు చెబుతున్నారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ నుంచి గెలుపొందిన లోక్ సభ సభ్యులు, రాజ్యసభ ఎంపీలు సమావేశానికి హాజరయ్యారు. వీరితో పాటు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ వచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని, కేంద్ర మంత్రులను పలుమార్లు కలిసి విజ్ఞాపన పత్రాలు సమర్పించారు. ముఖ్యంగా మూసీ నది ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు, ఫ్యూచర్ సిటీతో పాలు ఐటీఐఆర్, ఐఐఎం, బయ్యారం ఉక్కు పరిశ్రమ తదితర అంశాలను ప్రస్తావించారు. వినతి పత్రాలు తీసుకుంటున్న కేంద్ర ప్రభుత్వం నిధుల మంజూరు విషయాన్ని అటకెక్కించింది. దీంతో కేంద్ర మంత్రులు ఇద్దరున్నా నిధులు తేవడం లేదంటూ సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు చేశారు. మెట్రో విస్తరణకు, మూసీ ప్రక్షాళను కిషన్ రెడ్డే అడ్డుపడుతున్నారంటూ ఫైర్ అయ్యారు. మూసీ ప్రక్షాళన చేస్తే మొదటి తట్ట తానే మోస్తానని, తాను అడ్డుపడటం లేదని కిషన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ఆర్ఆర్ఆర్ అలైన్ మెంట్ మార్చుకుంటే బాగుండేదనే అభిప్రాయం వ్యక్తం కూడా చేశారు. మెట్రోకు తాను అడ్డుకాదని క్లారిటీ ఇచ్చారు. సమావేశానికి హాజరైతే ఇటు బీజేపీ, అటు బీఆర్ఎస్ తమ పార్టీ స్టాండ్‌ను కచ్చితంగా చెప్పాల్సి ఉంటుంది. అందుకే ఈ రెండు పార్టీల నేతలు హాజరు కాలేదని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. అయితే ది కాంగ్రెస్ విమర్శలకు పదను పెట్టేలా ఉంటుందని కూడా అంటున్నారు.

## మహిళా రిజర్వేషన్ చట్టాన్ని వెంటనే అమలు చేయాలి

హైదరాబాద్:మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయకపోవడంతో మహిళలు రాజకీయంగా నష్టపోతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని జనగణనతో ముడిపెట్టి కేంద్రం ఇప్పటికీ అమలు చేయడం లేదని విమర్శించారు. మహిళా రిజర్వేషన్లు అమలుకానందు వల్ల మహారాష్ట్ర, ఢిల్లీ, హర్యాన వంటి ఎన్నికలు జరిగిన రాష్ట్రాల్లో మహిళలు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. జనగణనకు బడ్జెట్‌లో నిధులు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జనగణన త్వరగా పూర్తిచేస్తే.. రాబోయే బీహార్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో మరింత మంది మహిళలు ఎమ్మెల్యేలుగా అవుతారన్నారు. ప్రతీ మహిళకు రూ.2500 ఇస్తామన్న హామీని అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడుతామని చెప్పారు. మహిళా సంఘాల ద్వారా కిరాయికి తీసుకుంటున్న బస్సులకు ఆర్టీసీ సకాలంలో కిరాయి చెల్లిస్తుందో లేదో స్పష్టత ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీ, ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం జీతాలు పెంచకపోవడం సరికాదని విమర్శించారు. మహిళలను ఎలా కోటీశ్వరులను చేస్తారో నిర్దిష్టమైన ప్రణాళికను ప్రభుత్వం బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ మహిళా కేంద్రీకృత పాలన చేశారని వెల్లడించారు. మహిళల కోసం అనేక పథకాలు, కార్యక్రమాలు చేపట్టారని చెప్పారు. కేసీఆర్ పెట్టిన పథకాలను తీసేసే కర్కోటక ప్రభుత్వం రాష్ట్రంలో ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేరళ ప్రభుత్వ పాఠ్య పుస్తకాల్లో మహిళా, పురుషుల సమానత్వపు బొమ్మలు ప్రచురిస్తున్నారని వెల్లడించారు. అలాంటి చర్యలు తెలంగాణలో కూడా రావాల్సి ఉందన్నారు. 'సమాజం ఎదుగుదలలో మహిళల పాత్ర గణనీయం. ప్రపంచ వ్యాప్తంగా మహిళలకు సమాన హక్కులు, గౌరవం, నిర్ణయాధికారం రావాల్సి ఉంది. అప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుంది. చిట్యాల ఐలమ్మ, రాణి రుద్రమాదేవి వంటి వీర మహిళలు తెలంగాణ గడ్డపై పుట్టడం మనకు గర్వకారణం. మహిళలకు కులమతాలు లేవు.. మహిళలది ఒకే కులం. మహిళలలు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలి. ఇళ్లలో మహిళలు ద్వితియ శ్రేణి పౌరులుగా ఉంటున్నారన్న వాదన వీగిపోవాలి. అమెరికాలో 40 శాతం మహిళలు ఉద్యోగాలు చేస్తుంటే, భారత్‌లో మాత్రం అది 17 శాతంగానే ఉంది. దేశంలో 50 శాతం మహిళలు ఉద్యగాలు చేస్తే దేశ జీడీపీకి మనం 5 లక్షల కోట్ల ఆదాయం ఇవ్వగలుగుతాం. కానీ మహిళలు ఉద్యోగాలు చేయదగడానికి గల సౌకర్యాలు ఉన్నాయా అన్నది ఆలోచించాలి. భూగర్భ గనులల్లో పనిచేయడం నుంచి అంతరిక్షంలోకి వెళ్లే వరకు మహిళలు ఎదిగారు. అయినా అనేక అవాంతరాలు ఉన్నాయి. వాటిని అధిగమించాల్సిన అవసరం ఉంది' అని చెప్పారు.

## మహిళా రక్షణలో కేంద్ర,రాష్ట్రాలు విఫలం

విజయవాడ: మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శలు చేశారు. మహిళలు అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శనివారంవిజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో షర్మిల మాట్లాడారు. స్త్రీ లేకపోతే జననం లేదు... గమనం లేదు. అసలు సృష్టే లేదని ఉద్ఘాటించారు. తల్లిగా, సోదరిగా, భార్యగా, కూతురుగా జీవితంలోని ప్రతి దశలోనూ మగవాడిని నడిపించేది మహిళ అని కొనియాడారు. స్త్రీ ఎక్కడ గౌరవం పొందుతుందో ఆ ఇల్లు, రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉంటుందని చెప్పారు. ఇవాళ దేశంలో, రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని విమర్శించారు. మహిళలు అంటే బీజేపీకి కనీస గౌరవం లేదని వైఎస్ షర్మిలా రెడ్డి మండిపడ్డారు. టు బ్యాంక్ కోసం మహిళలను సెకండ్ క్లాస్ సిటిజన్ కింద బీజేపీ లెక్కగట్టిందని వైఎస్ షర్మిలా రెడ్డి విమర్శించారు. వికసిత భారత్‌లో గంటకు 50 మంది మహిళలపై భౌతిక దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రోజుకు 80 మంది మహిళలపై లైంగిక వేధింపులు జరగడం అత్యంత శోచనీయమని వాపోయారు. పేరుకే నారీశక్తి వందన్ ... కానీ ఆచరణలో మాత్రం అమలు చేయడం లేదని చెప్పారు. మహిళలను వేధించిన చరిత్ర బీజేపీ, దాని అనుబంధ సంఘాలదని ధ్వజమెత్తారు. మహిళల భద్రతపై ఎన్ని ఫాస్టాక్ చట్టాలు. ఉన్నా... ఆచరణలో మహిళలకు న్యాయం శూన్యమని చెప్పారు. ఇటు రాష్ట్రంలో సైతం మహిళలకు గౌరవం లేదని వైఎస్ షర్మిలా రెడ్డి మండిపడ్డారు. డిచిన పదేళ్లలో 2 లక్షల మంది మహిళలపై వేధింపుల కేసులు నమోదయ్యాయని వైఎస్ షర్మిలా రెడ్డి గుర్తుచేశారు. గత ఐదేళ్లలో 25 శాతం అఘాయిత్యాలు పెరిగాయన్నారు. 54 వేల మంది మహిళల మిస్సింగ్ కేసులు నమోదు కావడం అత్యంత దారుణమన్నారు. మహిళలపై దాడుల్లో ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్‌గా ఉండటం సిగ్గుచేటుని అన్నారు. హింసకు కారణం అవుతున్న మద్యం, మత్తు పదార్థాలు అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ÷ర్ అయ్యారు. మరోవైపు మహిళా సాధికారత అంటూ చేస్తున్నది కూడా మోసమేనని విమర్శించారు.

## చట్టసభలో ప్రతిపక్ష హోదాకు నిబంధనలు

న్యూఢిల్లీ: శాసనసభలో ప్రతిపక్ష హోదా ఉండాలంటే మొత్తం సభ సంఖ్యాబలంలో పదిశాతం ఉండాలని ఐటీశ్శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిని తానని చెప్పారు. పార్లమెంట్, శాసనసభలో ఉండే నిబంధనలను తాము ఎలా ఉల్లంఘిస్తామని ప్రశ్నించారు. జగన్‌కు ప్రతిపక్ష హోదాపై మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో ఇండియాటుడే నిర్వహించిన కన్‌క్లేవ్‌లో లోకేశ్ మాట్లాడారు. ప్రపంచ భాషలు నేర్చుకోవడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు. జర్మనీ, జపాన్ భాషలను నర్సింగ్ వృత్తిలో ఉండే వారికి నేర్పిస్తున్నామని. దాని ద్వారా వారికి ఆదేశాల్లో అవకాశాలు లభిస్తాయని చెప్పారు. పిల్లలకు ఏది ఇష్టమో అది నేర్చుకునే అవకాశాలు ఇవ్వాలని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మనమిత్ర పథకం ద్వారా వాట్సాప్ సేవలను ఏపీలో అందుబాటులోకి తీసుకువచ్చామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్ తెలిపారు. కుల ధ్రువపత్రాలు, హాల్ టికెట్లు, ఇతర పత్రాలు,ల్యాండ్ రికార్డులన ఈజీగా వాట్సాప్ సేవలో పొందవచ్చని అన్నారు.విశాఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఎల్లప్పుడు దేశ ప్రగతిలో దోహదపడుతుందని అన్నారు. ర్ణాటకకు బెంగళూరు, తెలంగాణకు హైదరాబాద్ ఉంటుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు అడ్వాంటేజ్‌గా పని చేస్తున్నారని తెలిపారు. టాటా పవర్‌తో 7 గిగా వాట్స్ ఒప్పందం జరిగిందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌కు అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో తెలుగును ప్రమోట్ చేస్తున్నామని.. స్థానిక భాష తెలుగు అని ఉద్ఘాటించారు. భాషను బలవంతంగా రుద్దుతారని తాను నమ్మనని చప్పారు. వివిధ భాషలు నేర్చుకోవడం అవసరమన్నారు. ఏపీలో రెడ్ బుక్ మైయింటైయిన్ చేస్తున్నామని అన్నారు. వైసీపీ పాలనలో ఇసుక అక్రమ మైనింగ్ జరిగింది, సుప్రీంకోర్టులో కేసు కూడా నడుస్తుందని తెలిపారు. ఎన్డీఏకు తాము భేషరతుగా మద్దతు ఇస్తున్నామని ఉద్ఘాటించారు.హెచ్ ఆర్డీ శాఖ కావాలని తాను ఎంచుకున్నానని, దానిలో బలమైన టీచర్స్ యూనియన్లు ఉన్నాయని గుర్తుచేశారు. తన భార్య తన క్రెడిట్ కార్డు బిల్లు పే చేస్తుందని చెప్పారు. మహిళా దినోత్సవం ఒక్క రోజు మాత్రమే కాదు ...ప్రతిరోజూ జరుపుకోవాలని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయడంతో హైదరాబాద్‌లో 45000 మంది ఐటీ ఉద్యోగులు చంద్రబాబుకు మద్దతు తెలిపారని గుర్తుచేశారు. ఛాంపియన్ ట్రోఫీ ÷నైల్ ఇండియా గెలుస్తుందని మంత్రి నారా లోకేష్ ఆశాభవం వ్యక్తం చేశారు.

## సీట్లు తగ్గుతాయన్నది దుష్ప్రచారం

**నిజామాబాద్:** డీలిమిటేషన్ వల్ల దక్షిణాదిలో సీట్లు తగ్గుతాయన్నది ఉత్త ప్రచారమని నిజామాబాద్ బిజెపి ధర్మపురి అరవింద్ కొట్టి పారేశారు. ఇది కావాలని చేస్తున్న దుష్ప్రచారం అన్నారు.కేవలం ప్రాంతీయ పార్టీల తప్పుడు ప్రచారమని బీజేపీ నేత, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. శనివారం నిజామాబాద్‌లో ఎంపీ ధర్మపురి అరవింద్ మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తల సమిష్టి కృషితో ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిందని.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ గెలుపు మాదేనని ధీమా వ్యక్తం చేశారు. ఆల్ పార్టీల ఎంపీల సమావేశంలోనూ కాంగ్రెస్ రాజకీయం చేసిందని.. తమకు ప్రోటోకాల్ మేరకు ఆహ్వానం అందలేదని తెలిపారు. మార్చి 8న మహిళా దినోత్సవమని తెలిసి కూడా అదే రోజు సమావేశం ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. ముందస్తు షెడ్యూల్ వల్లే ఆల్ పార్టీ ఎంపీల మీటింగ్‌కు వెళ్లలేదని స్పష్టత ఇచ్చారు. కాంగ్రెస్‌కు దళితులపై ప్రేమ ఉంటే సీఎం కుర్చీ ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. తప్పుడు లెక్కలతో బీసీ రిజర్వేషన్ చట్టం ఎలా చేస్తారని ప్రశ్నించారు. నిజామాబాద్‌లో నవోదయ విద్యాలయం ఏర్పాటుకు మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి అడ్డుపుల్ల వేస్తున్నారని.. నవోదయ నిజామాబాద్ రూరల్‌లో వద్దని.. బోధన్‌లోని నిజాం సుగర్స్ భూమిలో ఏర్పాటు చేయాలనడం సిగ్గు చేటని విమర్శించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేతగాని దద్దమ్మలు అని.. వాళ్ల పని కూడా నేనే చేయాల్సి వస్తోందని ఘాటు విమర్శలు చేశారు. రేవంత్ సర్కార్ బీజేపీ ఎమ్మెల్యేలకు నిధులు ఇవ్వడం లేదని మండిపడ్డారు.

## మహిళలంటే సమాజంలో చిన్నచూపు

### సెకండ్‌గ్రేడ్ వర్కర్స్‌లా ట్రీట్‌మెంట్

### రన్‌ఫర్ యాక్షన్ ప్రారంభించిన మంత్రి సీతక్క

హైదరాబాద్: పురుషులు, మహిళలు అందరికీ సమానత్వం ఉండాలని, మహిళలు అంటే ప్రతి ఒక్కరిలో గౌరవం ఉండాలని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అన్నారు. హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్, పీపుల్స్ ప్లాజాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ నగర పోలీసు ఆధ్వర్యంలో రన్ ఫర్ యాక్షన్ 2కె/ 5కె రన్–2025 కార్యక్రమంను మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మహిళలందరికీ అంతర్జాతీయ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. మహిళలంటే సమజంలో ఇంకా చిన్న చూపు చూస్తున్నారు.. మహిళలు అంటే సెకండ్ గ్రేడ్ వర్కర్స్ లా చూస్తున్నారని అన్నారు. ఆపదలో ఉన్న మహిళలు, అమ్మాయిలను ఆదుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో మహిల వ్యక్తిత్వం వికాసం కోరుకోవాలి.. సమాజంలో మహిళలను ఎదుగనిద్దం, కాపాడుదామని మంత్రి సీతక్క తెలిపారు. మరోవైపు.. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర మహిళలకు చేయూత అందిస్తున్నారని, పోలీస్ శాఖ ఫ్రీ హాండ్ ఇచ్చారని అన్నారు. రాష్ట్ర మహిళలకు ప్రభుత్వం నుంచి అమలయ్యే అన్ని హామీలను అందిస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. మహిళల ఎదుగుదల గుర్తింపు కోసం అంతర్జాతీయ మహిళ దినోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళలు కష్టాలు అధిగమించి ముందుకు వెళుతున్నారు.. మహిళల భద్రత తమ బాధ్యత అని అన్నారు. మంత్రి సీతక్క ఎన్నో ఒడిదొడుకులు ఎదురుకుని ఈరోజు మన ముందు మంత్రిగా నిలబడ్డారని చెప్పారు. మహిళలు, అమ్మాయిల కోసం సిటి పోలీస్ / షీ టీమ్స్ ఎన్నో భద్రత చర్యలు తీసుకున్నాయని తెలిపారు. మహిళల భద్రత, శాంతి భద్రతలు కాపాడడంలో తాము రాజీపడమని సీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ పాల్గొన్నారు.



వేగుచుక్క

# నలందలో ఘనంగా మహిళ దినోత్సవం.

**వేగుచుక్క న్యూస్,ఆర్మూర్, మార్చి 8:**







పట్టణంలోని నలంద హై స్కూల్ లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్స వంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ప్రసాద్ మాట్లాడుతూ, సమాజంలో మహిళా అనేక పాత్రలు నిర్వహిస్తు తల్లిగా, సోదరిగా, భార్యగా మరియు చాల పాత్రలు నిర్వహిస్తూ అందరికీ సేవలు అందిస్తుందని అన్నారు. అందరికంటే ముందుగా మేలుకొని అందరికంటే చివరన పడుకొని కుటుంబాన్ని కంటికి రెప్పలా కాడుతోందని పేర్కొన్నారు. మహిళలు చేసే సేవకు విలువ కట్టలేనిది, అటువంటి మహిళామూర్తులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రిన్సిపల్ సాగర్ మాట్లాడుతూ, మహిళలు భర్తలలో సగభాగమని, భూమికి ఉన్నటువంటి ఓపికతో కుటుంబాన్ని పోషిస్తుందని అన్నారు. కార్యక్రమంలోపాఠశాలలోని ఉపాధ్యాయినిలను కరెస్పాండెన్స్ ప్రసాద్, ప్రిన్సిపల్ సాగర్ శాలువతో సత్కరించి, మేమోంటోలతో పాటు చీరలను బహూకరించారు.

# జేసీఐ ఇందూరు ఆధ్వర్యంలో....

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, మార్చి 8**




నగరంలోని వీఎన్నార్ పాఠశాలలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు..ఈ సందర్భంగా మహిళా కానిస్టేబుళ్ళతో పాటు జేసీస్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కళాలలితను సన్మానించారు.అనంతరం వీఎన్నార్ పాఠశాల విద్యార్థుల మాతృమూర్తులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.జేసీఐ అధ్యక్షురాలు పి. గౌతమి మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలని అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి జైపాల్ కాలే, పూర్వాధ్యక్షులు గంగాదాస్, యాదేష్ గౌడ్, లావణ్య, నయన్, జెసిఐ సభ్యులు సుకన్య, ప్రసన్న, రమాదేవి, రమ్య, వీణ పాల్గొన్నారు

# తెలంగాణ సిఖ్ సొసైటీ సేవలు ప్రశంసనీయం.

## - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు.



**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, మార్చి 08**

: తెలంగాణ సిఖ్ సొసైటీ ద్వారా అందిస్తున్న సేవలు ప్రశంసనీయం అని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అభినందించారు. తెలంగాణ సిఖ్ సొసైటీ వుమెన్ డెవలప్మెంట్ హబ్ శంకుస్థాపన కార్యక్రమాన్ని పురస్కరించుకుని శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ పక్కన ఉచిత నేత్ర, దంత వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ముఖ్య అతిథిగా విచ్చేసి, వైద్య శిబిరాలు ప్రారంభించగా, తెలంగాణ సిఖ్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు, రిటైర్డ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీ.జీ.పీ) తేజ్ దీప్ కౌర్ పాల్గొన్నారు. వైద్య శిబిరాలను ప్రారంభించిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ సిఖ్ సొసైటీ ద్వారా చేపడుతున్న సహాయ సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పాములబస్తీలో గల గురుద్వారాలో కలెక్టర్, రిటైర్డ్ డీజీపీ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. తెలంగాణ సిఖ్ సొసైటీ వుమెన్ డెవలప్మెంట్ హబ్ కు శంకుస్థాపన చేశారు. గురుద్వారాకు ఆనుకుని రేకుల షెడ్లలో నివాసాలు ఉంటున్న సిక్కు కుటుంబాల ఇళ్లను సందర్శించి వారి జీవన స్థితిగతులను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అర్హులైన వారికి పక్కా ఇళ్లు మంజూరు చేయాలని రిటైర్డు డీజీపీ కోరగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమాల్లో సిఖ్ సొసైటీ ప్రతినిధులు దర్శన్ సింగ్, మహేందర్ సింగ్, దీప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి వల్లే నవోదయ వెనక్కి.

## - నిజామాబాద్ ఎంపీ అరవింద్ ఆగ్రహం.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, మార్చి 8:**



బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి వివాదాల్లో ఉన్న నిజాం షుగర్ ఫ్యాక్టరీ భూములను చూపించి విద్యాలయాన్ని అడ్డుకు న్నారని ఎంపీ అర్వింద్ విమర్శించారు. జిల్లాలో కాంగ్రెస్ ఎమ్మె ల్యే నిర్వాకం కారణంగా నవోదయ వెనక్కి వెళ్లిందని వివరిం చారు. సుదర్శన్ రెడ్డి కేవలం తన ఈగోతోనే అడ్డుకున్నారని ఎంపీ ఆరోపించారు. శనివారం బిజెపి జిల్లా కార్యాలయంలో మీడియాతో ఎంపీ చిట్ చాట్ కార్యక్రమంలో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి సైతం స్థలం కోసం సత్వరమే అనుమతులు ఇవ్వాలని ఆదేశాలిచ్చారని గుర్తు చేశారు. కావాలనే సుదర్శన్ రెడ్డి వివా దాస్పద స్థలం చూపించి నవోదయను జిల్లాకు రాకుండా చేశారని ఆయన ఆరోపించారు. ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి అడిగినప్పటికీ.. కాదని చెప్పి రూరల్ నియోజకవర్గంలో నవో దయ ఏర్పాటుకు స్థలం చూశామని.. బీజేపీ త్యాగం చేసినా కాంగ్రెస్ నాయ కులు అడ్డుకట్ట వేసి నవోదయను జిల్లా కు రాకుండా చేశారని వెల్లడించారు. బోధన్ ఎన్ఎస్ఎఫ్ భూములు వివాదా స్పదంగా ఉన్నాయని బోధన్ ఎమ్మెల్యే కు తెలిసినా కావాలనే నవోదయకు ఆ స్థలాలను చూపిం చారన్నారు. ఎన్ఎస్ ఎఫ్ భూములు ప్రైవేట్ అని ఎమ్మె ల్యేకు తెలిసినా ప్రపోజల్స్ పంపడంలో అంతర్య మేమిటో తెలియట్లేదన్నారు. ఈ విషయమై ఇప్పటికే తాను సీఎంకు రాసినట్టు తెలిపారు.

**బీజేపీ, ఎంఐఎం మధ్యే పోటీ.**

రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలపై ఎంపీ అర్వింద్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇందూరులో కేవలం బీజేపీ, ఎంఐఎంల మధ్యే పోటీ ఉంటుందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కు ఒక సీటు కూడా రాదని జోస్యం చెప్పారు. ఇప్పట్లో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేలా కనబడడం లేదని వ్యాఖ్యానించారు.

# మున్నూరు కాపు ఉద్యోగుల ఆధ్వర్యంలో....

## - ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, మార్చి 8**



తెలంగాణ మున్నూరు కాపు ప్రభుత్వ ఉద్యోగులు మరియు విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం శనివారం మున్నూరు కాపు కళ్యాణమండపం ప్రగతి నగర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ యూనివర్సిటీ ప్రొఫెసర్ హారతి హాజరై మాట్లాడారు. మహిళలకు గౌరవం కల్పించినప్పుడే సమాజం ప్రగతి బాటన ఇంటి నుంచే మార్పు మొదలైతానికి తయారు చేయాల్సిన బాధ్యత మహిళలపైనే ఉందన్నారు. అమ్మగా ఇంటిని చక్కదిద్ది తొలి గురువుగా పాఠాలు నేర్పి సమాజానికి అందజేయాల్సిన బాధ్యత అమ్మపై ఉందని, లింగ సమానత్వాన్ని సాధించడంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా కుటుంబంలోనే ఆరంభించాలన్నారు. ఈ సమాజంలో సగ భాగమై ముందుకు సాగినప్పుడే నారీమణుల శక్తి అర్థమవుతుందన్నారు. గౌరవ అతిథిగా హాజరైన మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సుంకరి శ్రీలత మాట్లాడుతూ, ఇల్లు, బడి, గుడి ఈ మూడు స్థానాల్లో మార్పుకు అంకురార్పణ జరగాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే ప్రగతి సాధ్యమవుతుందన్నారు. సభా అధ్యక్షత తోట రాజశేఖర్ అధ్యక్షులు , ప్రధాన కార్యదర్శి డాక్టర్ అబ్బపు రవి, గౌరవ అధ్యక్షులు బుస ఆంజనేయులు, ముఖ్య సలహాదారులు ఆకుల ప్రసాద్ , కోశాధికారి భాషకి సురేష్, జీలకర్ర కిషన్, మహిళా కార్యదర్శి స్వర్ణలత, ఎండల స్వప్న, ఉపాధ్యక్షులు రేంజర్ల నరేష్, కానాపురం హరిచరణ్, అబ్బాయి లింబాద్రి, కనపురం శివ చరణ్, సాయికుమార్, సత్యనారాయణ, అబ్బాయి మోహన్, డాక్టర్ విశాల్ పాల్గొనగా, వివిధ శాఖల్లో పని చేస్తున్నటువంటి మున్నూరు కాపు ఉద్యోగిని సోదరిమనులను ఘనంగా సత్కరించడం జరిగింది.

# తొమ్మిదేళ్ల బాలిక కడుపులో కిలో వెంట్రుకలు..

చిన్న పిల్లలు ఎప్పుడూ అన్నం తినడానికి తెగ మారాం చేస్తారు. ఆ బాలిక కూడా అలాగే చేసింది. 9 ఏళ్ల వయసు వచ్చినా సరిగ్గా ఆహారం తీసుకో లేదు. తల్లిదండ్రులు బలవంతంగా పెట్టిన ప్రతీసారి వాంతులు చేసుకునేది. దీంతో భయపడ్డ అమ్మా, నాన్నలు వైద్యుల వద్దకు వెళ్లగా.. పరీక్షించిన డాక్టర్లు ఆమె కడుపు లో కిలో వెంట్రుకలు ఉన్నట్లు తెలిపారు. దీంతో తల్లిదండ్రులు షాక్ అయ్యారు. వెంటనే సర్జరీ చేయించి జుట్టు మొత్తాన్ని బయటకు తీయించారు. అయితే ఈ వెంట్రుకలన్నీ కడుపులోకి ఎలా వెళ్లాయో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

దాదాపుగా చిన్న పిల్లలందరూ అన్నం తినడానికి తెగ మారాం చేస్తుంటారు. కానీ పిల్లల కడుపుమాడుతుంటే చూడలేక కొట్టో, బతిమాలో తల్లిదండ్రులు బలవంతంగా వారికి గోరుముద్దలు పెడుతుంటారు. ఇలా బలవంతంగా పెట్టినప్పుడు పలువురు పిల్లలు వాంతులు చేసుకుంటూ ఉండడం కూడా సహజమే. కానీ 9 ఏళ్ల బాలిక కూడా ఇలాగే చేసింది. కడుపు నొప్పంటూ ఏడ్చింది. తినకపోవడం వల్లే ఇలా జరుగుతుందను కున్న అమ్మా నాన్నలు కొన్నాళ్లు అలాగే ఉన్నారు. కానీ బాలికకు నొప్పి ఎక్కువ కాగా ఆస్పత్రికి తీసుకెళ్తే ఆమె కడుపులో వెంట్రుకలు ఉన్నాయని తేల్చారు వైద్యులు. మరి ఆ తర్వాత ఏం జరిగిందో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

బిహార్‌లోని ముజఫర్‌పూర్‌కు చెందిన ఓ 9 ఏళ్ల బాలిక ఎప్పుడూ సరిగ్గా అన్నం తినేది కాదు. చిన్నప్పటి నుంచి అన్నం తినమనగానే మొహం చిరాగ్గా పెడతూ తల్లిదండ్రులకు చుక్కలు చూపించేంది. కానీ వారు మాత్రం బతిమాలో, బామాలో బుజ్జాయికి అన్నం పెట్టేవాళ్లు. అయితే వయసు పెరుగుతూ వస్తున్న కొద్దీ బాలిక అలాగే చేయడంతో బెదిరించి మరీ అన్నం పెట్టడం ప్రారంభించారు. అయితే ఇటీవలే ఆ చిన్నారికి కడుపు నొప్పి వచ్చింది. ఆహారం సరిగ్గా తినకపోవడం వల్లే అలా జరిగిందని భావించిన తల్లిదండ్రులు.. బలవంతంగా చిన్నారికి అన్నం తినిపించారు. దీంతో వెంటనే వాంతి చేసుకుంది. అప్పుడు ఆపేసిన తర్వాతి రోజు అలాగే చేశారా అమ్మా, నాన్నలు. కానీ చిన్నారి మాత్రం వాంతులు చేసుకుంటూనే ఉంది. అలాగే కడుపు నొప్పంటూ విపరీతంగా ఏడవడం ప్రారంభించింది. దీంతో జనవరి 19వ తేదీన వాళ్లు స్థానికంగా ఉండే ఓ ఆస్పత్రికి వెళ్లారు. అయితే బాలికను పరీక్షించిన వైద్యులు.. ఆమె కడుపులో ఏదో గట్టి పదార్థం ఉందని చెప్పారు. చిన్నారినని వెంటనే ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లి స్కానింగ్ చేయించాలని వివరించారు. అది విన్న తల్లిదండ్రులు వెంటనే ముజఫర్‌పూర్‌లోని శ్రీకృష్ణ మెడికల్ ఆస్పత్రికి వెళ్లారు.

అక్కడే వైద్యులు బాలికను పరీక్షించి ఆమెకు రక్తహీనత ఉందని గుర్తించారు. అలాగే చిన్నారి కడుపులో వెంట్రుకలు ఉన్నట్లు స్కానింగ్ ద్వారా తెలుసుకున్నారు

. ఎలాగైనా సరే ఆ జుట్టును కడుపులోంచి తీసేయాలని చెప్పారు. అయితే రక్తం ఎక్కువగా లేదు కాబట్టి ముందు రక్తం ఎక్కించి ఆపై సర్జరీ చేశారు. ఇలా బాలిక కడుపులోంచి మొత్తంగా కిలో వెంట్రుకలను బయటకు తీశారు. ఆ తర్వాతే చిన్నారి తల్లిదండ్రులు వైద్యులతో మాట్లాడుతూ.. అసలు బాలిక కడుపులోకి ఇంత జుట్టు ఎలా వచ్చిందని అడిగారు.

ఈక్రమంలోనే వైద్యులు స్పందించి.. మీ అమ్మాయి ఎప్పుడైనా జుట్టు నమలడం వంటివి మీరు చూశారా అని

అడిగారు. దీనికి వెంటనే తల్లిదండ్రులు అవునని.. కానీ చిన్నారి నమిలి ఉమ్మేస్తుందనుకున్నా మని చెప్పారు. అలా చేయొద్దని చాలా సార్లు హెచ్చరించినా పాప వినలేదని తెలిపారు. కానీ ఇంత మొత్తంలో జుట్టు తినేసిందని మేము ఊహించలేదంటూ స్పష్టం చేశారు. అంతేకాకుండా చిన్నారి ఎప్పుడూ జుట్టు నములుతుందనే కోపంతోనే బాలికకు ఇటీవలే గుండు కూడా కొట్టించినట్లు వివరించారు. ఆ తర్వాతే కడుపు నొప్పి ఎక్కువైందని చెప్పగా.. పాపే జుట్టు తిందని వైద్యులు వెల్లడించారు. ముఖ్యంగా బాలికకు ట్రికోటిలోమేని యా అనే మానసిక జబ్బు ఉందని.. దీని వల్లే ఆమెకు ట్రికోబీజర్ అనే వ్యాధి సోకిందని చెప్పారు. ఈ జబ్బు బారిన పడ్డ వారంతా జుట్టు తింటారని దీన్ని శస్త్ర చికిత్స ద్వారా మాత్రమే తొలగించగలమని వివరించారు.

# నలుగురు మహిళా సైనికులను విడుదల చేసిన హమాస్..



గాజా కాల్పుల విరమణ ఒప్పందం ప్రకారం .. హమాస్ తాజాగా నలుగురు మహిళా సైనికులను విడుదల చేసింది. ముఖ్యంగా వారి నలుగురినీ మిలిటరీ యూనిఫామ్‌లోనే తీసుకు వచ్చి రెడ్ క్రాస్‌కు అప్పగించింది. అయితే ఇందులో కరీనా అరీవ్, డానియెల్ గిల్‌బోవా, లిరి అల్బాజ్‌లతో పాటు నామా లెవి కూడా ఉంది. ఈమెను హమాస్ గతంలో తీవ్రంగా హింసించి తీసుకు వెళ్తున్న వీడియో వైరల్ కాగా.. ముఖమంతా రక్తంతో నిండిపోయి ఉంది. ప్రస్తుతం ఆమె సంతో షంగా నవ్వుతూ రాగా.. అంతా సంబుర పడిపోయారు. గాజా కాల్పుల విరమణ ఒప్పందం ప్రకారం.. హమాస్ శనివారం రోజు నలుగురు మహిళా సైనికులను విడుదల చేసింది. ముఖ్యంగా ఈ నలుగురిని మిలిటరీ యూనిఫామ్‌లోనే తీసుకు వచ్చి రెడ్ క్రాస్‌కు అప్పగించగా.. వారంతా తెగ సంబుర పడిపోతూ ఫొటోలకు ఫోజులు ఇచ్చారు. అలాగే వీరి వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతుండగా.. ఇందులో ఓ మహిళా సైనికురాలిని చూసి అంతా తెగ సంబుర పడిపోతున్నారు. ఆమె కూడా ఇందులో ఉందా అంటూ కామెంట్లు చేస్తూనే హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరి ఆ మహిళా అధికారి ఎవరు, ఆ కథేంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం. ప్రస్తుతం విడుదల అయిన నలుగురు మహిళా సైనికులను హమాస్.. 2023 అక్టోబర్ 7వ తేదీన గాజా సరిహద్దుకు సమీపంలోని వహల్ ఓజ్ మిలిటరీ బేస్ నుంచి బంధించి తీసుకెళ్లింది. అయితే అప్పుడు కేవలం 19 ఏళ్ల వయసు కల్గిన నామా లెవి కూడా అందులో ఉన్నారు. హమాస్ నామా లెవిని తీవ్రంగా కొట్టగా.. ముఖమంత్రి రక్తమయం అయింది. ఒళ్లంతా గాయాలు కాగా.. చేతులు కట్టిపడేసి జీపులో వేసుకుని వెళ్లిపోయారు. అప్పట్లో ఈ వీడియో నెట్టింట సంచలం రేపింది. అయితే అప్పటి నుంచి ఇప్పటి వరకు హమాస్ వద్దే వీరంతా బందీలుగా ఉన్నారు. సరిగ్గా 477 రోజుల పాటు వీరికి హమాస్ నిత్యం నరకం చూపించింది. అయి తే తాజాగా కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి రాగా.. మొదటి రోజే గాజా నుంచి ముగ్గురు ఇజ్రాయెల్ బందీలను హమాస్ విడుదల చేసింది. ఇందుకు ప్రతిగా ఇజ్రాయెల్ కూడా 100 మంది పాలస్తీనా పౌరులకు విముక్తి కల్పించింది. ఈ నలుగురు అధికారుల కు మిలిటరీ యూని ఫామ్ వేసి మరీ తీసుకువ చ్చి రెడ్ క్రాస్‌కు అప్పగించింది. అయితే వీరిలో కరీనా అరీవ్, డానియెల్ గిల్‌బోవా, లిరి అల్బాజ్‌లతో పాటు నామా లెవి కూడా ఉంది. అంతా సంబుర పడిపోతున్నారు. ముఖ్యంగా హమాస్ బంధీలుగా తీసుకు వెళ్తున్న రోజు రక్తంతో తడిసిపోయిన నామా లెవి.. ఆమె.. ఈమెనే కదా అంటూ కామెం ట్లు చేస్తున్నారు. ఇదంతా ఇలా ఉండగా.. 42 రోజుల తొలి దశ కాల్పుల విరమణ ఒప్పందలో తమ చెరలో ఉన్న 94 మంది బందీల్లో 33 మందికి హమాస్ విముక్తి కల్పించబోతుంది. అలాగే అందుకు ప్రతిగా ఇజ్రాయెల్ 1700 మందికి పైగా పాలస్తీనియన్లను విడిచి పెట్టబోతుంది.

వేగుచుక్క
సీసీత స్రళల గొంతుక...

# కలర్స్ స్వాతి విడాకుల ఇష్యూ..



కలర్స్ స్వాతి గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. టీవీ షో కలర్స్‌తో కెరీర్‌ను మొదలు పెట్టిన స్వాతి సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టి బాల నటిగా నటించడంతో పాటు హీరోయిన్‌గానూ పలు సినిమాల్లో నటించింది. ఆ మధ్య ఇండస్ట్రీకి కొన్నాళ్లు దూరంగా ఉన్నా తిరిగి సినిమాల్లో నటించేందుకు స్వాతి రెడీ అవుతున్నారు. మరో వైపు స్వాతి విడాకుల గురించి మళ్లీ మీడియాలో వార్తలు వస్తున్నాయి. కొన్నాళ్ల క్రితం తన సోషల్ మీడియా అకౌంట్స్ నుంచి భర్త వికాస్ ఫోటోలను పూర్తిగా డిలీట్ చేసింది. ఆ సమయంలో విడాకుల వార్తలను కొట్టి పారేసింది. తాజాగా ఈ ఇష్యూ మళ్లీ హాట్ టాపిక్ అవుతుంది ఎందుకంటే..

టాలీవుడ్‌లో తెలుగు అమ్మాయిలు హీరోయిన్స్‌గా కనిపించని సమయంలో కలర్స్ స్వాతి హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి తనకంటూ ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకున్నారు. కలర్స్ అనే టీవీ షో ద్వారా పాపులారిటీని సొంతం చేసుకోవడం ద్వారా సినిమాల్లో ఆఫర్లు సొంతం చేసుకుంది. సినిమాల్లో మొదట స్వాతి బాల నటిగా కనిపించారు. ఆ తర్వాత కొన్నాళ్లకు హీరోయిన్‌గానూ సినిమాల్లో నటించారు. స్వాతి నటించిన అష్టాచమ్మా సినిమా ఎంత పెద్ద విజయాన్ని సొంతం చేసుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తెలుగు అమ్మాయి కావడంతో టాలీవుడ్‌లో పెద్ద హీరోలకు జోడీగా నటించే అవకాశాలు దక్కించుకోలేక పోయింది. అయితే స్వాతి వచ్చిన ప్రతి ఆఫర్‌ని సద్వినియోగం చేసుకున్నారు.

తెలుగులో పెద్ద ఆఫర్లు రాకున్నా ఇతర భాషల్లో ఈమెకు మంచి గుర్తింపు దక్కింది. ముఖ్యంగా తమిళ్, మలయాళంలో స్వాతి నటించిన సినిమాలకు మంచి స్పందన దక్కింది. రెండు దశాబ్దాలుగా ఇండస్ట్రీలో కొనసాగుతున్న స్వాతి మధ్యలో గ్యాప్ తీసుకున్నా రెగ్యులర్‌గా వార్తల్లో ఉంటున్నారు. 2018లో వికాస్‌ను వివాహం చేసుకున్న స్వాతి కొన్నాళ్లకే ఆయన నుంచి విడి పోయిందనే వార్తలు వచ్చాయి. కానీ ఆ సమయంలో స్వాతి ఆ వార్తలను కొట్టి పారేసింది. ఆ తర్వాత కొన్నాళ్లకు తన సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ నుంచి పెళ్లి ఫోటోలతో పాటు, వికాస్‌తో ఉన్న ఫోటోలు అన్నింటిని డిలీట్ చేసింది. ఆ సమయంలోనే ఇద్దరూ విడి పోయారు అంటూ బలంగా ప్రచారం జరిగింది.

ఆ సమయంలోనూ స్వాతి తాము విడిపోలేదని చెప్పే ప్రయత్నం చేసింది. ఫోటోలను డిలీట్ చేస్తే విడాకులు తీసుకున్నట్లు ఎలా అవుతుందని ఆమె ప్రశ్నించింది. తమ ఫోటోలు అన్నీ భద్రంగా దాచుకున్నట్లుగా ఆమె చెప్పుకొచ్చింది. దాంతో అప్పుడు స్వాతి - వికాస్‌ల విడాకుల వార్తలకు తెర పడింది. తాజాగా మరోసారి వీరి విడాకుల గురించి ప్రచారం మొదలైంది. ఫోటోలు డిలీట్ చేసిన స్వాతి ఇప్పుడు వికాస్‌ను సోషల్ మీడియాలో అన్‌ఫాలో చేసింది. దాంతో ఇద్దరి విడాకులకు ఇదే సాక్ష్యం అంటూ నెటిజన్స్ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఫోటోలు డిలీట్ చేసిన సమయంలో కవర్ చేసిన స్వాతి ఇప్పుడు అన్‌ఫాలో విషయంపై ఎలా స్పందిస్తుంది అనేది చూడాలి.

సాధారణంగా సెలబ్రెటీలు విడాకులు తీసుకుంటే బాహాటంగా ప్రకటిస్తారు. కానీ స్వాతి మాత్రం తమ విడాకుల విషయాన్ని ఎందుకు రహస్యంగా ఉంచుతుందని కొందరు ప్రశ్నిస్తున్నారు. వికాస్‌తో ఆమెకి విభేదాలు ఉన్నాయేమో కానీ విడాకులు తీసుకుని ఉండదని కొందరు అంటున్నారు. విడాకులు తీసుకోని కారణంగానే ఇప్పటి వరకు ఆమె అధికారికంగా ఆ విషయాన్ని వెల్లడించలేదు. ఫోటోలు డిలీట్ చేయడం, అన్‌ఫాలో చేయడం చూస్తూ ఉంటే ఇద్దరి మధ్య సఖ్యత లేదనే వాదనలకు బలంచేకూరింది.

# వేడి పుట్టించేలా పోజులు



పూజా హెగ్డే ప్రస్తుతం నెట్టింట్లో వదిలిన ఫోటోలు చూస్తే మైండ్ బ్లాక్ అవ్వాల్సిందే. ఇక వేడి పుట్టించేలా పెట్టిన పోజులు చూసి ఆమె ఫ్యాన్స్‌కు పిచ్చెక్కేలా ఉంది. సోషల్ మీడియాలో మామూలుగానే తారలు అందాల ప్రదర్శనలో రెచ్చిపోతోంటారు. ఇక ఇప్పుడు ఇలా పూజా హెగ్డే హాట్ ఫోటో షూట్లతో కుర్రాళ్లను కట్టి పడేసేందుకు వచ్చారు. ప్రస్తుతం వీరి ఫోటోలు నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి.

సోషల్ మీడియాలో తారల సందడి మామూలుగా ఉండదన్న సంగతి తెలిసిందే. సోషల్ మీడియాలో తారలు తమ తమ అందాలను ప్రదర్శిస్తూ ఫాలోవర్లను పెంచుకుంటూ ఉంటారు. హీరోయిన్ల ఫోటో షూట్లకు, వారు పెట్టే పోజులకు వారి వారి ఫ్యాన్స్ ఫిదా అవుతుంటారు. తాజాగా పూజా హెగ్డే, వంటి వారు పెట్టిన ఫోటోలకు సోషల్ మీడియా వేడెక్కిపోయేలా ఉంది. ఇన్ స్టాలో వీరు పెట్టిన మంటలు ఇప్పట్లో చల్లారేలా లేవు. ఇక పూజా హెగ్డే అయితే అటు సినిమాలతో ఇటు సోషల్ మీడియాలో అందాల ప్రదర్శనతో అందరినీ మెప్పిస్తూ ఉంది. ప్రస్తుతం ఈ బుట్టబొమ్మకు తెలుగులో అంతగా ఆఫర్లు రావడం లేదనిపిస్తుంది. బాలీవుడ్ మీదే పూజా హెగ్డే ఎక్కువగా ఫోకస్ పెట్టినట్టుగా అనిపిస్తోంది. జనవరి 31న షాహిద్ కపూర్ దేవా సినిమాతో ఆడియెన్స్ ముందుకు పూజా హెగ్డే రాబోతోంది. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా కూడా సోషల్ మీడియాను మాత్రం వదిలిపెట్టదు. పూజా హెగ్డే ప్రస్తుతం నెట్టింట్లో అందాల ప్రదర్శనతో అందరినీ కట్టి పడేస్తోంది. ఘాటు అందాల ప్రదర్శనతో హాటు ఫోటోలను వదిలింది. ఇక ఈ ఫోటో షూట్ చూస్తే ఆమె ఫాలోవర్లకు కునుకు ఉండకపోవచ్చునిపిస్తోంది. నెట్టింట్లో హీరోయిన్ల అందాల ప్రదర్శన మీద ఎప్పుడూ చర్చలు జరుగుతూనే ఉంటాయి. ఇలాంటి ఫోటో షూట్లతోనే భామలు మీడియాలో, సోషల్ మీడియాలో ఎక్కువగా హైలెట్ అవుతుంటారన్న సంగతి తెలిసిందే.

# మధుప్రియని అరెస్ట్ చేయాల్సిందే..

ఆడపిల్లానమ్మా.. నువ్వు బాధపడకమ్మా అంటూ అప్పట్లో జానపద గీతంతో సంగీత ప్రియుల్ని మెప్పించిన సింగర్ మధుప్రియ రీసెంట్‌గా సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో 'గోదారి గట్టుపైన రామచిలకవే' అంటూ రమణగోగులతో గొంతు కలిపి.. సంగీత ప్రపంచాన్నే ఊపేసింది. తన గాన మాధుర్యంగా సంగీత ప్రియుల్ని ఆకట్టుకుంటున్న సింగర్ మధుప్రియ.. వివాదంలో చిక్కుకున్నారు. ఇటీవల జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర ఆలయంలో ఒక పాట చిత్రీకరణ జరిగింది.

'గోదారి గట్టుపైన రామచిలకవే' అంటూ రమణగోగులతో గొంతు కలిపి.. సంక్రాంతికి వస్తున్నాం సినిమా బ్లాక్ బస్టర్ హిట్‌లో భాగం పంచుకున్న సింగర్ మధుప్రియ వివాదంలో చిక్కుకున్నారు. తెలుగు సినీ, బుల్లి తెర ప్రేక్షకులకు సింగర్ మధుప్రియ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. చిన్నప్పటి నుంచే గాయనిగా మధుప్రియ టీవీల్లో కనిపిస్తూ వస్తుంది. గద్దర్ వంటి కళాకారులతో కలిసి ప్రదర్శనలు ఇవ్వడం ద్వారా తెలుగు రాష్ట్రాల్లో మధుప్రియ ఫేమస్ అయ్యారు. ఎన్నో టీవీ షోల్లో పాల్గొని తన గాత్రంతో అలరించిన మధుప్రియ సినిమాల్లోనూ పాటలు పాడి ఆకట్టుకున్నారు.



ఎప్పుడూ పాటలతో, తన మ్యూజిక్ వీడియోలతో సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఉండే మధు ప్రియ ఈసారి ఒక వివాదం కారణంగా వార్తల్లో నిలిచింది. తెలంగాణ రాష్ట్రం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర ఆలయంలో మధుప్రియ తన కొత్త మ్యూజిక్ ఆల్బమ్ షూటింగ్ చేశారు. సాధారణంగా గుడిలో షూటింగ్‌కి అనుమతి ఉండదు. గర్భ గుడిలోని దేవుడిని ఫోన్‌తో ఫోటోలు దించేందుకు అనుమతి ఉండదు. కానీ మధు ప్రియ ఆలయంలోని గర్భగుడిలో షూటింగ్ చేసింది. అక్కడ కెమెరాలు పెట్టి మరీ తన పాట చిత్రీకరణ చేయడం పెద్ద దుమారంను రేపుతోంది. ఈ విషయమై బీజేపీ నాయకులు, హిందుత్వ వాదులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికే బీజేపీ నాయకులు మధుప్రియపై చర్యలు తీసుకోవాలం టూ డిమాండ్ చేస్తున్నారు. మధు ప్రియ హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తించారని వారు ఆరోపిస్తున్నారు. ఈనెల 20వ తారీకు గాయని మధుప్రియ శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర ఆలయంలోని గర్భగుడిలో ప్రైవేట్ ఆల్బమ్ సాంగ్ షూట్ చేశారు. గర్భగుడిలోకి వెళ్లడానికి ఆమెకు ఆలయ అధికారులు అనుమతి ఇవ్వలేదని కొందరు అంటూ ఉంటే, కొందరు ఈవో అనుమతితోనే మధుప్రియ గర్భగుడిలో షూటింగ్ చేసిందని కొందరు ఆరోపిస్తున్నారు. ఇప్పటి వరకు ఈ విషయమై ఆలయ అధికారుల నుంచి అధికారికంగా స్పందన రాలేదు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తించినందుకు గాను మధుప్రియను కఠినంగా శిక్షించాలని, ఆమెపై పోలీసులు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అంతే కాకుండా ఆలయంలో షూటింగ్‌కు అనుమతించినందుకు, విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు గాను గుడి ఈవోను సస్పెండ్ చేయాలని స్థానిక భక్తులు, బీజేపీ నాయకులు గుడి ముందు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన తెలియజేశారు. అయితే ఈ వివాదాన్ని కొంతమంది రాజకీయంగానూ వాడుకుంటుంటున్నారనే వాదన కూడా వినిపిస్తుంది.



దేవర సినిమాతో టాలీవుడ్‌లో అడుగుపెట్టిన ఈ భామ వింతకోరికలేంటో చూసేయండి. తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలైన శ్రీదేవి నట వారసురాలిగా జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో అడుగు పెట్టింది. హిందీలో చాలా సినిమాలే చేసినా ఏ ఒక్క సినిమా ఈమెకు స్టార్‌డం తెచ్చి పెట్టలేదు. కానీ సోషల్ మీడియా ద్వారా ఈమె షేర్ చేసే ఫోటోలు, వీడియోల కారణంగా, శ్రీదేవి, బోనీ కపూర్ కూతురు కావడంతో బాలీవుడ్‌లో వరుసగా ఆఫర్లు వచ్చాయి. సక్సెస్ దక్కకున్నా బాలీవుడ్‌లోనే సినిమాలు చేస్తూ వచ్చిన జాన్వీ కపూర్ గత ఏడాది దేవర సినిమాతో టాలీవుడ్‌లో అడుగు పెట్టింది. షూటింగ్ నిమిత్తం హైదరాబాద్ వచ్చినా, ఏదైనా ప్రత్యేక రోజుల్లో అయినా జాన్వీ కపూర్ తప్పనిసరిగా తిరుమల తిరుపతి వెళ్లి వెంకటేశ్వర స్వామిని దర్శించుకుంటూ ఉంటారు. నెలకు కనీసం ఒక్కసారి అయినా తిరుమల శ్రీవారిని జాన్వీ కపూర్ దర్శించుకుంటుంది. తిరుమలకు ఎప్పుడు వచ్చినా చాలా సంతోషంగా ఉంటుందని, ప్రశాంతంగా అనిపిస్తుందని జాన్వీ కపూర్ అంటుంది. గతంలో ఒకసారి తాను తిరుపతిలోనే పెళ్లి చేసుకుంటాను అంది. కుటుంబ సభ్యులతో,

# ముగ్గురు పిల్లలతో సెటిల్ అవుతా..

స్నేహితులతో, సినిమా ఇండస్ట్రీకి చెందిన వారితో ఎప్పుడూ జాన్వీ కపూర్ తిరుపతికి వచ్చి పోతూ ఉండటం మనం చూస్తూనే ఉంటాం. తాజాగా ఒక టాక్ షోలో తనకు తిరుమల తిరుపతిపై ఉన్న అభిమానాన్ని మరోసారి చాటుకుంది. కరణ్ జోహార్‌తో కలిసి టాక్ షోలో పాల్గొన్న జాన్వీ కపూర్ మాట్లాడుతూ.. తిరుపతిలో పెళ్లి చేసుకుని ముగ్గురు పిల్లలకు తల్లి అయ్యి అక్కడే భర్తతో కలిసి జీవితాన్ని గడపాలని కోరుకుంటున్నాను. ప్రతి రోజూ గోవింద నామాలు వింటూ, అరటి ఆకులో భోజనం చేస్తూ, మణిరత్నం మ్యూజిక్ వింటూ జీవితాన్ని సంతోషంగా సాగించాలని కోరుకుంటున్నట్లు చెప్పింది. లుంగీ కట్టుకుని ఉన్న తన భర్తకు మసాజ్ చేస్తూ జీవితాన్ని సంతోషంగా, రొమాంటిక్‌గా, ప్రశాంతంగా గడపాలని కోరుకుంటున్నట్లు జాన్వీ కపూర్ చెబుతూ ఉంటే పక్కనే ఉన్న కరణ్ జోహార్ షాక్ అయ్యి అలాగే ఆమె వైపు చూస్తూ ఉండి పోయారు. జాన్వీ కపూర్‌కి తిరుమల అన్నా, అక్కడి పరిసరాలు అన్నా చాలా ఇష్టం అని గతంలోనే చాలా సార్లు చెప్పింది. జాన్వీ కపూర్ కోరిక చాలా వింతగా ఉందని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తే, జాన్వీ కపూర్ వంటి సింపుల్ పర్సన్‌ని ఇండస్ట్రీలో చాలా అరుదుగా చూస్తూ ఉంటామని కొందరు అంటున్నారు. ప్రస్తుతానికి ఇండస్ట్రీలో హీరోయిన్‌గా చాలా బిజీగా ఉన్న జాన్వీ కపూర్ తన కోరిక నెరవేరడానికి చాలా కాలమే వెయిట్ చేయాల్సి రావచ్చు.

# 'మదగజరాజా'.. సీన్‌లోకి వెంకీమామ




మదగజరాజా సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని సొంతం చేసుకుంది. సినిమా దాదాపు రూ.50 కోట్ల వసూళ్లు రాబట్టింది. తమిళ్‌లో విజయాన్ని సొంతం చేసుకున్న ఈ సినిమాను తెలుగులో డబ్ చేసి రిలీజ్‌కి రెడీ చేశారు. రేపు వెంకటేష్ చేతుల మీదుగా ట్రైలర్ విడుదల కానున్న ఈ సినిమాను జనవరి 31న తెలుగు రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు.


టాలీవుడ్‌లో సంక్రాంతి సందర్భంగా మూడు పెద్ద సినిమాలు విడుదల అయ్యాయి. అందులో సంక్రాంతికి వస్తున్నాం సినిమా బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుని రూ.300 కోట్ల వసూళ్ల దిశగా పరుగులు తీస్తుంది. మరో సినిమా డాకు మహారాజ్ సినిమా రూ.150 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. మరో సినిమా గేమ్ ఛేంజర్ నిరాశ పరచింది. మరో వైపు కోలీవుడ్‌లో పొంగల్ రేసులో స్టార్ హీరో అజిత్ సినిమా నిలువనుందని మొదటి నుంచి వార్తలు వచ్చాయి. కానీ చివరి నిమిషంలో కొన్ని కారణాల వల్ల అజిత్ మూవీ విడుదల క్యాన్సల్ అయ్యింది. దాంతో అర డజను చిన్న తమిళ సినిమాలు విడుదల అయ్యాయి. అందులో విశాల్ నటించిన 'మదగజరాజా' సినిమా సైతం ఉంది.

విశాల్ హీరోగా అంజలి, వరలక్ష్మి శరత్ కుమార్ హీరోయిన్స్‌గా నటించిన మదగజరాజా సినిమాకు సుందర్ సి దర్శకత్వం వహించారు. ఎప్పుడో 2013లో విడుదల కావాల్సిన ఈ సినిమా కొన్ని అనివార్య కారణాల వల్ల వాయిదా పడుతూ వచ్చింది. షూటింగ్ అంతా పూర్తి అయిన తర్వాత నిలిచి పోయిన మదగజరాజా సినిమాను పొంగల్ రేసులో దర్శకుడు సుందర్ సి దించారు.

విశాల్ ఆరోగ్య పరిస్థితి గురించి చర్చ జరగడంతో పాటు మదగజరాజా సినిమా గురించి జనాల్లో చర్చ మొదలైంది. ఆ సినిమా ఈవెంట్‌లో విశాల్ ఇలా అంటూ వీడియోలు వైరల్ కావడంతో సినిమాకు బజ్ క్రియేట్ అయ్యింది. సినిమాకి క్రియేట్ అయిన బజ్ కి తగ్గట్లుగా పాజిటివ్ టాక్ దక్కింది. సినిమా మొదటి పది రోజుల్లోనే దాదాపుగా రూ.40 కోట్ల వసూళ్లు రాబట్టిన మదగజరాజా సినిమా లాంగ్‌రన్‌లో వంద కోట్లు రాబట్టడం ఖాయం అనే ధీమాతో బాక్సాఫీస్ వర్గాల వారు ఉన్నాయి. ఇప్పుడు టాలీవుడ్ ప్రేక్షకుల ముందుకు మదగజరాజా సినిమా రాబోతుంది. జనవరి 31న తెలుగు రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున విడుదల చేయడం కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి.

తెలుగులో విశాల్‌కి మంచి మార్కెట్ ఉంది. గతంలో ఆయన నటించిన పలు తమిళ సినిమాలు తెలుగులో డబ్ అయ్యి మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ముఖ్యంగా విశాల్ మాస్ సినిమాలకు ఇక్కడ మంచి ఫాలోయింగ్ ఉంది. అందుకే ఈ సినిమాను తెలుగులో డబ్ చేస్తే కచ్చితంగా లాభం ఉంటుందని భావించి థియేటర్ రిలీజ్‌కి సిద్ధం అయ్యారు. దర్శకుడు సుందర్ సి సైతం తెలుగు ప్రేక్షకులకు సుపరిచితుడు. అందుకే మదగజరాజా సినిమాకి బిగ్ రిలీజ్ దక్కింది. రేపు (జనవరి 25) వెంకటేష్ చేతుల మీదుగా మదగజరాజా సినిమా ట్రైలర్‌ను లాంచ్ చేయబోతున్నారు. సినిమా విడుదలకు ముందు విశాల్ లేదా అంజలి హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో పాల్గొనే అవకాశాలు ఉన్నాయి. మొత్తానికి తెలుగులోనూ అదే టైటిల్‌తో డైరెక్ట్ తెలుగు సినిమా రేంజ్‌లో రిలీజ్‌కి ప్లాన్ చేస్తున్నారు. తమిళ్ ఫలితం తెలుగులో రిపీట్ అయ్యేనా చూడాలి.

# ప్రభాస్‌కి విలన్‌గా



మెగా హీరో వరుణ్ తేజ్ కెరీర్ ప్రస్తుతం చాలా వీక్‌గా ఉంది. ఎన్ని ప్రయోగాలు చేసినా, ఎలాంటి విభిన్నమైన పాత్రలు వేసినా ఫలితం మాత్రం రావడం లేదు. వరుణ్ తేజ్ ఒక కమర్షియల్ సక్సెస్ అందుకొని చాలా కాలం అయిపోయింది. ఇటీవల రిలీజైన మట్కా కూడా ఘోరంగా ఫెయిల్ అయింది. దీంతో ఏం చేయాలా అనే ఆలోచనలో వరుణ్ తేజ్ ఉన్నాడు. అయితే ఇలాంటి సమయంలో ఓ క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

ప్రభాస్-సందీప్ రెడ్డి వంగా కాంబోలో 'స్పిరిట్' అనే చిత్రం రానుంది. ఇందులో నిజాయతీ గల పోలీస్ ఆఫీసర్ పాత్రలో ప్రభాస్ నటించబోతున్నారు. అయితే ఈ సినిమాలో మెగా హీరో వరుణ్ తేజ్‌ని ఒక విలన్ రోల్‌కి సెలక్ట్ చేశారంటూ టాక్ నడుస్తోంది. ఇది నిజమో కాదో తెలియదు కానీ ఈ వార్త మాత్రం వైరల్ అవుతోంది. ముఖ్యంగా ప్రభాస్ ముందు వరుణ్ తేజ్ విలన్‌గా కరెక్ట్‌గా సరిపోతాడంటూ రెబల్ ఫ్యాన్స్ కూడా అంటున్నారు. ఎందుకంటే వరుణ్ తేజ్ ఆరడగులపైనే ఉంటాడు.. పైగా బాడీ కూడా అదిరిపోతుంది. దీంతో ప్రభాస్ ముందు సరిగ్గా సరిపోతాడంటూ ఫ్యాన్స్ పోస్టులు పెడుతున్నారు.

ఇదే సందర్భంలో గతంలో ప్రభాస్ గురించి వరుణ్ తేజ్ మాట్లాడిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. గతంలో వరుణ్ తేజ్ సినిమా ఈవెంట్‌కి ప్రభాస్ గెస్టుగా వెళ్లారు. ఆ సమయంలో ప్రభాస్ గురించి వరుణ్ తేజ్ చాలా గొప్పగా మాట్లాడాడు. "నేను చాలా ఇంటర్వ్యూల్లో చెప్పాను.. నేను ఛత్రపతి నుంచో బాహుబలి నుంచో ఆయన ఫ్యాన్ కాదు.. ఈశ్వర్ సినిమా అప్పుడే నేను ఫస్ట్‌డే మార్నింగ్ షోకి వెళ్లాను.. అంత ఇష్టం ప్రభాస్ అంటే.. ఆయనతో స్టేజ్ పంచుకోవడం చాలా ఆనందంగా ఉంది." అంటూ వరుణ్ తేజ్ అన్నాడు. ఈ వీడియోని ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు ఫ్యాన్స్. అప్పట్లోనే వరుణ్ తేజ్ ఓ హింట్ ఇచ్చాడని.. ప్రభాస్‌తో నటించాలని వరుణ్‌కి ఎప్పటినుంచో కోరిక ఉందంటూ నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు. ఖచ్చితంగా ఈ కాంబో అదిరిపోతుందని అభిప్రాయపడుతున్నారు. ఇక ఈ చిత్రం క్యాస్టింగ్ గురించి ఇప్పటివరకూ సందీప్ రెడ్డి చెప్పలేదు. ప్రస్తుతానికి అయితే స్పిరిట్ స్క్రిప్ట్ వర్క్‌తో ఆయన బిజీగా ఉన్నారు. కానీ సాధారణంగానే సందీప్ రెడ్డి క్యాస్టింగ్ సెలక్షన్ చాలా బావుంటుంది. యానిమల్ సినిమాకి విలన్‌గా బాబీ డియోల్‌ని తీసుకోవడం ఏ రేంజ్‌లో క్లిక్ అయిందో తెలిసిందే. ఈ సినిమాతో బాబీ కెరీర్‌యే టర్న్ అయిపోయింది. మరి ఇప్పుడు వరుణ్ తేజ్‌ని కూడా అలానే ఏమైనా ట్రాక్‌లోకి తెస్తాడేమో చూడాలి.